Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 174 | Thusday : 19.06.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :174 | గురువారం 19 జూన్ 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774



## ఫోన్ ట్యాపింగ్..
# ఆంధ్రా నేతలను వదల్లేదు

- తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి
- అప్పట్లో ఏపీ నేతల ఫోన్లో కూడా ట్యాప్ చేసినట్లు తాజాగా సమాచారం
- తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసునకు సంబంధించి ఎస్ఐబి మాజీ ఓఎస్డి ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారణ చేపడుతున్న సంగతి తెలిసిందే.
- ముఖ్యంగా ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఫోన్లను సైతం అప్పట్లో ట్యాపింగ్ చేసినట్లు తెలియడం సంచలనం సృష్టిస్తోంది.

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయవాడ**

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అప్పట్లో ఏపీ నేతల ఫోన్లో కూడా ట్యాప్ చేసినట్లు తాజాగా సమాచారం అందుతోంది. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసునకు సంబంధించి ఎస్ఐబి మాజీ ఓఎస్డి ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారణ చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఫోన్ ట్యాపింగు కేసులో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఫోన్లను సైతం అప్పట్లో ట్యాపింగ్ చేసినట్లు తెలియడం సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసు కొత్త మలుపునకు దారి తీసినట్లు అయ్యింది. అప్పట్లో కెసిఆర్ తో జగన్మోహన్ రెడ్డికి ఉన్న స్నేహం కారణంగానే చంద్రబాబు, లోకేష్ ను అప్పటి తెలంగాణ సర్కార్ టార్గెట్ చేసుకున్నట్లు ప్రచారం సాగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఫోన్ ట్యాపింగు తెరపైకి వచ్చింది. అప్పట్లో కెసిఆర్ రాజకీయ ప్రత్యర్థులను వెంటాడారని.. అందులో కాంగ్రెస్ తో పాటు బిజెపి నేతలు బాధితులుగా మిగిలారన్న విమర్శలు ఉండేవి. ఈ నేపథ్యంలో తెలంగాణ - మిగతా3లో





## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- కేసీఆర్ చేతిలో మోసపోయిన ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది
- రాష్ట్ర రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తానని హామీ

## హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లల్లో
# వేగం పెంచండి

- పంట ఉత్పత్తుల్ని వాణిజ్య కోణంలోనే చూడాలి
- రైతులకు ఇబ్బంది కలగకుండా పంట ఉత్పత్తుల కొనుగోలు జరగాలి
- పంట వివరాలు, పర్యవేక్షణకు సాంకేతికత వినియోగించండి
- ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాలి
- ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలు అమలు చేయండి
- మామిడి, పొగాకు, కోకో పంటల మద్ధతు ధరలపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

పొగాకు, మామిడి తదితర పంట ఉత్పత్తులకు సంబంధించి నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పంట ఉత్పత్తులను వాణిజ్య కోణంలోనే చూడాలని, వీలైనంత మెరుగైన ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో మామిడి, పొగాకు, కోకో పంటల మద్ధతు ధరతో పాటు వివిధ అంశాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ ఏడాది హెచ్డీ బర్లీ పొగాకు 80 మిలియన్ కేజీల మేర ఉత్పత్తి వచ్చిందని సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటి వరకూ 27 మిలియన్ కేజీల మేర విక్రయాలు జరిగినట్టు అధికారులు తెలిపారు. మిగిలిన 53 మిలియన్ కేజీల హెచ్డీ బర్లి పొగాకును త్వరగా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందులో 33 మిలియన్ కేజీల పొగాకును 24 కంపెనీల ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్టు అధికారులు వివరించారు. మరో 20 మిలియన్ కేజీల మేర పొగాకును - మిగతా3లో



## ఆర్థిక వ్యవస్థకు విఘాతం

- దొంగనోట్ల నిందితుడికి బెయిల్ నిరాకరణ
- నకిలీ కరెన్సీ నోట్ల ముద్రణ ఆర్థిక వ్యవస్థకు విఘాతం కలిగిస్తుంది
- రూ.8 లక్షల నకిలీ డబ్బుతో నిందితుడిని పోలీసుల అదుపులోకి




## ఇకపై హిందీ తప్పనిసరి కాదు

- ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు హిందీని మూడవ భాషగా తప్పనిసరిగా బోధించడాన్ని రద్దు
- ఈ మేరకు పాఠశాల విద్యా శాఖ నూతన నోటిఫికేషన్ జారీ
- మహారాష్ట్ర పాఠశాలల్లో త్రిభాషా సూత్రం అమలు

# 'రేవంత్‌కు చంద్రబాబుకు ఉన్న లాలూచీ ఏంటో'?



- బనక చర్ల ప్రాజెక్ట్ అపాలంటే ఢిల్లోలో ఉద్యమాలు చేయాలి
- ఇక్కడ ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో ఒరిగేదేమీ లేదు
- డిల్లీకి వెళ్ళే సీఎంలలో రేవంత్ గిన్నిస్ బుక్ రికార్డు.

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

రేవంత్‌కు చంద్రబాబుకు ఉన్న లాలూచీ ఏంటో? రేవంత్ నల్లమల టైగర్ కాదు..పేపర్ టైగర్ రేవంత్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేశారు. బుధవారం (జూన్18) ఎమ్మెల్సీ కవిత ప్రస్తుత రాష్ట్ర రాజకీయాలపై మీడియాతో మాట్లాడారు. 'కేంద్ర బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని కోరుతూ తెలంగాణ జాగృతి తరుపున జులై 16,17,18న రైల్వే రోకోలు నిర్వహిస్తాం. రైల్వే వ్యవస్థను స్తంబింపజేస్తాం. బనక చర్ల ప్రాజెక్ట్ అపాలంటే ఢిల్లోలో ఉద్యమాలు చేయాలి. ఇక్కడ ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో ఒరిగేదేమీ లేదు. డిల్లీకి వెళ్ళే సీఎంలలో రేవంత్ - మిగతా3లో



## మీ ప్రమేయం లేదు..
## ఇక మీదట ఉండబోదు కూడా!

- పహల్గాం, ఆపరేషన్ సిందూర్ పరిణామాల సమయంలో భారత్-అమెరికా మధ్య ఏ స్థాయిలోనూ వాణిజ్య ఒప్పందం గురించి చర్చలు జరగలేదు
- భారత్-పాకిస్తాన్ మధ్య అమెరికా మధ్యవర్తిత్వానికి అంశంపైనా చర్చలు కూడా జరగలేదు
- కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి భారత్‌పాక్ మధ్య మిలిటరీ స్థాయి చర్చలు జరిగాయి.



## ఇరాన్‌లోని 1100 లక్ష్యాలను ధ్వంసం చేశాం

- ఇజ్రాయెల్ బలగాల ప్రకటన
- అణు ముప్పును తాము ఒక వ్యూహం ప్రకారం అణచివేస్తున్నాం
- 'మేం ఒక పద్ధతి ప్రకారం ఇరాన్‌లోని అణుముప్పును నాశనం చేస్తున్నాం
- మా దాడులు వారి నష్టాన్ని గణనీయంగా పెంచుతున్నాయి

### మామిడి రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపిన వ్యక్తి

## మనయంగ్ డైనమిక్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 18:**
మామిడి రైతులకుఅండగా నేనున్నామీకు ఏ కష్టంవచ్చినానాకు ఫోన్ చేయండి రైతులకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్ జైన్ జ్యూస్ ఫ్యాక్టరీకి మామిడి కాయలు తీసుకు వచ్చిన మామిడి రైతులకు ట్రాక్టర్ డ్రైవర్లకు స్వయంగా రెండు కిలోమీటర్లు నడిచి అన్నదానం వాటర్ బాటిల్స్ అందించిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఎంతోమంది ఎమ్మెల్యేలుగా మంత్రులుగా డిప్యూటీ స్పీకర్లుగా డిప్యూటీ సీఎంలుగా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో పనిచేశారు. వారు ఎప్పుడూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయలేదు సార్ అని మామిడిరైతులు డ్రైవర్లు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అభినందనలు తెలియజేశారు. తెలుగుదేశ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం ఏది ఉన్న చేసిచూపుతుంది. కొంతమంది మామిడి రైతులకు తప్పుడు సమాచారా న్నిదృశప్రచారం చేస్తున్నారు. అలాంటి వాటిని రైతులు నమ్మకండి అండగా నేనున్నా.. నేను రైతు బిడ్డనే రైతులు కష్టాలు అన్ని నాకు తెలుసు ప్రతి మామిడికాయ ఫ్యాక్టరీ తీసుకుంటుంది. ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు స్వామి దాస్ మాజీ మండల అధ్యక్షుడు దేవసుందరం జైన్ ఫ్యాక్టరీ మేనేజర్ దిలీప్ సీఐ వాసంతి కృష్ణమ్మ నాయుడు యాదవసాధికార సమితిజిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, జిల్లా మహిళా నాయకురాలు ఇందిరమ్మ నియోజకవర్గం మీడియా కోఆర్డినేటర్ కిషన్ చంద్ నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ దస రాజు, జ్యోతి యాదవ్ బుల్లెట్ రాజా, అన్నా దొరై నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ద్రావిడ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం



**గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 18:**
కుప్పంనియోజకవర్గం గుడిపల్లి మండలంలోని ద్రావిడ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యోగాంధ్ర ఆరోగ్య ఆంధ్రమాసోక్షవాలలో భాగంగా బుధవారం రోజు విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవంను విశ్వవిద్యాలయ ఉద్యోగులు, విద్యార్థులు ఘనంగా నిర్వ హించారు. ముందుగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఏం.దొరస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 21.06.25 వైజాగ్‌లో నిర్వహించ బడుతున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో మనమందరం భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిజిస్టార్ ఆచార్య వి. కిరణ్ కుమార్, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య కే. శ్యామల పాల్గొన్నారు.

## రైతులుకు డ్రోన్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి





**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్18:**
శ్రీకాళహస్తి తొట్టంబేడు మండలం నందు వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న డ్రోన్స్‌ను 80% రాయితీతో అందించిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బొజ్జల బృందమ్మ ,కోలా ఆనంద్ పాల్గొన్నారు. తొట్టంబేడు మండలం నందు ఐదు రైతు గ్రూపులకు ఐదు డ్రోన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొజ్జల. సొంతంగా డ్రోన్ ను ఆపరేట్ చేసిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు రానున్న రోజుల్లో మరిన్ని డ్రోన్స్‌ను, వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై పంపిణీ చేసే విధంగా కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోడీ కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జేడీ అగ్రికల్చర్, ఏడిఏ అగ్రికల్చర్, ఏవో అగ్రికల్చర్ అధికారులు, మండల అధ్యక్షులు మునిరాజా నాయుడు, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, గాలి మురళి నాయుడు, వెంకటాచలం, కొన్నలి రమేష్, రామ నాయుడు, భాస్కర్, భాస్కర్ నాయుడు, చంద్రారెడ్డి, రమాదేవి, శంకర్ నాయుడు, వాసు నాయుడు, చలపతి మరియు తదితరులు పాల్గొన్నారు.

### రైతులను అన్ని విధాల ఆదుకుంటాం...

### సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి..

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్

**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 18:**



రైతులను అన్ని విధాల ఆదుకుంటాం అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. బుధవారం గంగాధర నెల్లూరు ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద వ్యవసాయ యంత్ర పరికరాలు రాయితీ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ ఎన్డీఏ కుట మిత్రప్రభుత్వంలో రైతులకు వ్యవసాయ యంత్రపరికరాలు కావాలన్నా రాయితీతో అందిస్తాము,రైతులకు ఏ అవసరం వచ్చి నా నాకు తెలియజేస్తే వాటిని పరిష్కారా న్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే చిత్తూరు జిల్లాలో 977 చిన్న సన్న కారు రైతులకు వ్యవసాయ పరికరాల సరఫరా రాయితీ నిధులు ఒక కోటి 67 లక్షల 95,000 వేల సబ్సిడీ యంత్ర పరికరాలను రాయితీతో పంపిణీచేయడం జరిగింది. అని ఎమ్మెల్యే తామస్ తెలిపారు. అనంతరం సబ్సిడీ ఎంత పరికరాలను రైతులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి మురళీకృష్ణ ఎంపీడీవో కృష్ణ మహేశ్వర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు స్వామి దాసు నియోజక వర్గ బిజెపి ఇన్చార్జి రాజేంద్రన్, కృష్ణమ నాయుడు దేవసుందరం జ్యోతి యాదవ్ చెంగ్రాయ యాదవ్ నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ దసరాజూ మండ లాధికారులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఆలయం, గాలి గోపురం నందు 2 వేల మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం





**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 18:**
శ్రీకాళహస్తి శ్రీకాళహస్తి ఆలయం, గాలిగోపురం దగ్గర ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్సవం కార్యక్రమంలో భాగంగా యోగాంధ్ర 2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ,శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా వలన శరీరానికి మేలు చేయడంతో పాటు ఏకాగ్రత పెరగడం మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చని అప్పుడే ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలు రాష్ట్ర వ్యర్థంగా, జిల్లా వ్యాప్తంగా చేసుకుంటున్నాము అని యోగాంధ్రలో భాగంగా యోగాను ప్రతి ఒక్క ఇంటికి ప్రతి ఒక్క మనిషికి చేరవేసేలాగా ముఖ్యమంత్రి జిల్లా అధికారులకు ప్రజా ప్రతినిధులకు అందరికీ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. మన జిల్లాలో సుమారుగా తొమ్మిది లక్షల మంది పైగా యోగాలో రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. రిజిస్ట్రేషన్ చేసిన ప్రతి ఒక్కరికి యోగా మీద శిక్షణ ఇవ్వడం జరిగింది అని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున కూడా ప్రతి ఒక్క చోట ప్రతి ఒక్క ఇంట్లో, ప్రతి ఒక్క గ్రామం, సచివాలయం పరిధిలో మండల పరిధిలో నియోజకవర్గ పరిధిలో జిల్లా స్థాయి పరిధిలో అన్ని చోట్ల కూడా 21వ తారీఖున చాలా పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం చేయబోతున్నాము అని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పిల్లల నుంచి పెద్దవాళ్ళ వరకు ప్రతి ఒక్కరు కూడా భాగస్వామ్యం కావాలని తెలిపారు. యోగా మన జీవితంలో ఒక దినచర్యలో భాగంగా అవ్వాలనీ, 21 తారీకు తర్వాత కూడా ప్రతి ఒక్క యోగాను కొనసాగిం చాలని అన్నారు. యోగా మన శరీరానికి మేలు చేయడంతో పాటు ఏకాగ్రత పెరుగడం, మానసిక ఒత్తిడి నుంచి ప్రశాంతత, దీర్ఘకాలిక జబ్బులను కూడా నయం చేస్తుందని తెలిపారు. కనుక ప్రతి ఒక్కరు కూడా యోగాను మీ జీవితంలో ఒక భాగం చేసుకోవాలి యోగాంధ్రాలో భాగంగా మనం జిల్లాలో చాలా క్యాంపెయిన్స్ చేసాం అదేవిధంగా అత్యంత ప్రాముఖ్య మైనటువంటి మన జిల్లాలో రెండు ప్రదేశాలలో కూడా యోగా చేసాం అని తెలిపారు. శ్రీకాళహస్తిస్వర స్వామి చెంతన మనం ఈరోజు శ్రీకాళహస్తి పట్నంలో యోగా చేసుకుంటున్నాం ఇక్కడ చాలా ఆహ్లాదకరంగా ఉంది అని అన్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విన్నూత ఆలోచన దిశలో ఈరోజు ఇక్కడ యోగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇంత పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నటువంటి యోగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు గిన్నిస్ బుక్ చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. జిల్లాలో 9 లక్షల పైగా యువత, యువకులు వృద్ధులు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఈనెల 21వ తేదీ జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కావచ్చు అని తెలిపారు. ఉరుకుల పరుగులు జీవితంలో మార్పు రావాలన్న ఆరోగ్యం బాగుండాలి అన్న యోగ అనేది తప్పని సరి అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక అరగంటసేపు తమ కోసం సమయం కేటాయించి మెదడు, ఆత్మ ప్రశాంతంగా ఉండేలా ఆనందకర జీవితం గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ ఓ బాపిరెడి, జిల్లా పర్యాటక శాఖ అధికారి జనార్దన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు మహిళలు, విద్యార్థులు, యోగ అభ్యాసకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గొంతుకకు ఆత్మీయ సత్కారం

### బిసి విభాగం, తెలుగుదేశం పార్టీ



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 18:**
శ్రీకాళహస్తి ప్రజాస్వామ్య విలువలను ఏమాత్రం పట్టించుకోకుండా ప్రజల సంక్షేమం,అభివృద్ధికి పాటుపడాల్సిన మాజీ సియం జగన్ రెడ్డి అరాచకవాదంతో పేట్రేగిపోతుంటే, ఎప్పటికప్పుడు మీడియా ద్వారా వైసిపి దుశ్చర్యలను ఎండగట్టిన ప్రజా గొంతుకల్లో ఒకటైన టివి5 సాంబశివ రావుకి తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం చేశారు. దేవాలయాల సందర్శనలో భాగంగా తన ఆత్మీయ మిత్రులతో కలిసి శ్రీకాళహస్తికి విచ్చేసిన టివి5 వైస్ ఛైర్మన్ సాంబశివ రావుకి స్థానిక ప్రజాస్వామ్య వాదులు, పలువురు బిసి సంఘాల నాయకులతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసిపలు విషయాలపై ముచ్చటించారు. గత వైసిపి పాలనలో అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజాస్వామ్య పరిరక్షకులకు అండగా నిలిచి, జగన్ రెడ్డి దురాగతాలను ప్రజలలోకి తీసుకెళ్ళడంలో అవిశ్రాంతంగా పనిచేసిన మీడియా ప్రతినిధులలో సాంబశివ రావు ఒకరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమం,అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు, సీనియర్ నాయకులు మునిరాజా యాదవ్, పేట బాలాజీ రెడ్డి, వజ్రం కిషోర్, బీమాల భాస్కర్ ముదిరాజ్, మణి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మరాజుల స్వామి గోడపత్రికల ఆవిష్కరణ



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్18:**
శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన ద్రౌపతి సమేత ధర్మరాజు స్వామి వారి బ్రహ్మోత్సవాలు పోస్టల్ ఆవిష్కరించిన శ్రీకాళహస్తి శాస నసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి,ఆలయ ఈ ఓ బాపిరెడ్డి, ఈనెల 27వ తేదీ శుక్రవారము నుండి జూలై 9వ తారీకు బుధవారము వరకు బ్రహ్మోత్సవాలు జరుగును. బుధవారం మేధా గురుదక్షిణామూర్తి సన్నిధానంవద్ద పోస్టల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి బాపిరెడ్డి, ఆలయ డిప్యూటీ ఏఈఓ ఎన్.ఆర్ కిష్టారెడ్డి, ఆలయ అధికారులు, తెలుగుదేశంపార్టీ కన్నలి ప్రతాప్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థులకు బుక్స్‌ను పంపిణీ చేసిన మైనార్టీ అధ్యక్షుడు జాకీర్ అహ్మద్

**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 18:**



సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లలో భాగంగా విద్యార్థుల నోట్ బుక్స్ మరియు టెక్స్ట్ బుక్స్‌లను అట్టహాసంగా జెడ్ పీహెచ్ఎస్ రాబర్ట్సన్ పేట ఉర్దూలో కుప్పం మైనార్టీ అధ్యక్షుడు జాకీర్ అహ్మద్, పాఠశాల చైర్మెన్ అల్లా బకష్, వైస్ చైర్మన్ అస్మత్, కో ఆప్షన్ మెంబర్లు ఖాసీం, జాలు, షామీర్, హెచ్ ఎం మోహన్ సింగ్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిల్లలను ఉద్దేశించి మాట్లాడి పుస్తకములు పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల సమస్యలు ఏవివున్నా వెంటనే పరిష్కరిస్తామని జాకీర్ తెలిపారు.

## నేడు ఉచిత కంటి పరీక్షా శిబిరము




**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 18:**
చౌడేపల్లిమండల కేంద్రమైన చౌడేపల్లి ఆరోగ్య కేంద్రం నందు ఈనెల 19న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మండల వైద్యాధికారి పవన్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఎంఎన్ఐ హాస్పిటల్ చెన్నై వారి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు చేసి కంట్రీలో పొరవున్న వారికి ఉచితముగా కంటి ఆపరేషన్ చేసి లెన్స్ అమర్చబడుతుందన్నారు వెంటనే ఆసుపత్రి వాహనంలో చెన్నైకి వెళ్ళుటకు సిద్ధముగా రావలెను అన్నారు ఆపరేషన్‌కి ఎంపికైన వారికి భోజనము వసతి నల్ల కంటి అద్దములు మందులు ఉచితంగా ఇవ్వబడుతుందన్నారు ఇంతకు ముందు కంటి ఆపరేషన్ చేయించుకున్న వారు ఈ శిబిరంలో తప్పకుండా కంటి పరీక్షలు చేసుకొనవలయునని అన్నారు తలనొప్పి కంటిలో నీరు కారుటకన్ను అదురుట కంటిలో మంటలు దగ్గర చూపు దూరపు చూపు గంటికి సంబంధించిన వ్యాధులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## పెద్ద కొండమరిలో గ్రామ దేవతల జాతర




**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 18:**
చౌడేపల్లి మండలం పెద్ద కొండ మర్రి గ్రామ పంచాయతీ పెద్ద కొండామర్రి గ్రామంలో కొలువై ఉన్నటువంటి ముగ్గురమ్మలను కన్నా అమ్మ మూలపుటమ్మ మూడు ప్రాంతాలలో వెలసిన గ్రామ దేవతలు గంగమ్మలకు జాతరను అత్యంత వైభవంగా నిర్వహించారు. పంచాయతీ కేంద్రమైన పెద్ద కొండ వారిలో రెండు రోజులపాటు గంగమ్మల జాతరలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే ఆయా ఆలయాల్లో గ్రామ దేవతలకు అభిషేకాలు అలంకరణలు చేశారు. పగలంతా వివిధ కార్యక్రమాలు జరిగిన అనంతరం రాత్రి మహిళలచే పిండి దీపాలతో దీపారా ధన గావించారు. బుధవారం తెల్లవారుజామున భక్తిశ్రద్ధలతో దీపారాధనలో మహిళలు గ్రామంలో తిరుగుతుంటే గంగమ్మ కరుణ చూసినట్టుగా మహిళలు ఆరాధనలో మునిగిపోయారు ఎటు చూసినా అలంకరణలు అమ్మవార్లకు పొంగళ్ళు నైవేద్యం గడప గడపన బలిదాన భోజనం వంటి కార్యక్రమాలలో గ్రామంకిటకిటలా డింది ప్రతి సంవత్సరం పెద్ద కొండమర్రిలో జాతరను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ప్రధాన కూడలిలో పిరమిడ్ల గోలిపే విద్యుత్ దీపాల అలంకరణలను వివిధ రంగురంగుల పుష్పాలలో దివ్యంగా సుందరంగా అలంకరించారు. పట్టణాలలో పొరుగు రాష్ట్రాలకు జీవనోపాధికి వెళ్లి జాతరకు తిరిగి రావడంలో పెద్ద కొండ మర్రిలో పండుగ వాతావరణం నెలకొంది గ్రామంలోని అమ్మవార్లకు మొదటగా పెద్దపులి గంగమ్మకు పిండి దీపాలతో దీపారాధన మహిళలచే చేపట్టడం జరిగింది. అనంతరం కుంటి గంగమ్మకు కూడా అలాగే పిండి దీపాలతో దీపారాధన గావించారు. బుధవారం తెల్లవారు జామున నడివీధి గంగమ్మకు దీపారాధన పిండి దీపాలతో రంగురంగుల పుష్పాల తో అమ్మవారికి దీపారాధన గావించడం జరిగింది అనంతరం బలిదానం భోజనాలు వంటి కార్యక్రమాలతో గ్రామం కిటకిట లాడుతూ కనిపించింది.

### సీఎం నారా చంద్రబాబు నాయుడుని

## కలిసిన ఎమ్మెల్యే ఆదిమూలం

**సత్యవేడు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 18:**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం సీఎం క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మెమరాండం సమర్పించారు. ఈ కలయిక సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆప్యాయంగా స్పందించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అనంతరం ఎమ్మె ల్యే, ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరుకొని 13 మంది బాధిత కుటుంబాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సీఎంఓ అధికారుల నుండి స్వీకరించారు. తన సిఫార్సు మేరకు తన సత్యవేడు నియోజకవర్గంలోని 13 మంది బాధితులను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకున్న గౌరవ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అనం తరం ఆర్అండ్బి శాఖ ముఖ్య కార్యదర్శి క్రాంతి లాల్ దండేను ఎమ్మెల్యే కలుసు కొని సత్యవేడు నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న రోడ్లు నిర్మాణం చేపట్టాలని కోరారు.

Cell: 9440352030 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# ఫోన్ ట్యాపింగ్..
# ఆంధ్రా నేతలను వదల్లేదు



-మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించారు. ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ను ఏర్పాటు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ ఓఎస్డి ప్రభాకర్ రావును అదుపులోకి తీసుకున్నారు. పూర్తిస్థాయిలో విచారణ జరపగా ఏపీలో టిడిపి నేతల ఫోన్లను సైతం ట్యాపింగ్ చేసినట్లు ప్రభాకర్ రావు ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. విదేశాల నుంచి కొనుగోలు చేసిన ప్రత్యేక పరికరం ద్వారా వారి ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు సమాచారం.అప్పట్లో ఏపీలో జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉండేవారు. తెలంగాణలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉండేవారు. వారిద్దరి ఉమ్మడి శత్రువు చంద్రబాబు. 2018లో తెలంగాణలో ఓడించేందుకు చంద్రబాబు ప్రయత్నించారని.. అందుకు రిటర్న్ గిఫ్ట్ తప్ప దని హెచ్చరించారు కేసీఆర్. 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి పరోక్ష సహకారం అందించి మరింత దగ్గరయ్యారు. అప్పటినుంచి చంద్రబాబును రాజకీయంగా దెబ్బ కొట్టాలని భావించారు ఇద్దరు నేతలు. ఈ క్రమంలో తెలంగాణ సర్కార్ ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడిందని.. చంద్రబాబుతో పాటు లోకేష్ ఫోన్లు సైతం ట్యాప్ చేసినట్లు తాజాగా విచారణలో మాజీ ఓఎస్డి వెల్లడించినట్లు తెలుస్తోంది. కేవలం జగన్మోహన్ రెడ్డికి రాజకీయ ప్రయోజనం చేకూర్చాలన్న ఉద్దేశంతో అప్పట్లో ఆ పనికి పాల్పడినట్లు విచారణలో ఒప్పుకున్నట్లు సమాచారంఅయితే ఒక్క టీడీపీ నాయకులే కాదు. కెసిఆర్ కు వ్యతిరేకంగా ఉన్న అన్ని రాజకీయ పార్టీల నేతల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ప్రచారంలో ఉంది. విచారణలో కూడా ఇదే అంశాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. మాజీ ఓఎస్డి వాంగ్మూలంతో మాజీ సీఎం కేసీఆర్ చుట్టూ వుచ్చు బిగుస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే తెలంగాణలో ఫోన్ ట్యాపిం గు ప్రకంపనలు ఏపీకి కూడా తాకాయి. మరి ఎటువైపునకు దారితీస్తాయో చూడాలి.

**నా ఫోన్ ట్యాప్ చేశారు**

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు ఓ సంచలనం. గత సీఎం కేసీఆర్ ప్రతిపక్ష నేతలు, సినీ నటులుతోపాటు.. తనకు గిట్టని జడ్జీల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేయించారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై విచారణ జరుగుతోంది. ఈ కేసులో ఏ1 గా ఉన్న ప్రభాకర్‌రావు ఇటీవలే హైదరాబాద్‌కు వచ్చారు. ఏసీబీ విచారణ చేస్తోంది. ఈ క్రమంలో ఏపీ పీసీసీ చీఫ్, దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ తనయ వైఎస్.షర్మిల బాంబు పేల్చారు.తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు కొత్త మలుపు తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన ఫోన్లు కూడా ట్యాప్ చేయబడినట్లు సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ ఫోన్ ట్యాపింగ్ కార్యకలాపాల వెనుక ఎస్ఐబీ మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావు బృందం ఉందని, ఈ విషయంలో గోప్యత కోసం కోడ్ భాషను ఉపయోగించినట్లు షర్మిల ఆరోపించారు. తాను ఎవరితో మాట్లాడుతున్నారన్న సమాచారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎప్పటికప్పుడు చేరవేయబడినట్లు ఆమె అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయిఫోన్ ట్యాపింగ్ కార్యకలాపాలను గుర్తించిన వైఎస్ షర్మిల, తన గోప్యతను కాపాడుకోవడానికి వ్యక్తిగత ఫోన్లను మార్చినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావు బృందం, షర్మిల ఫోన్ సంభాషణలను అత్యంత గోప్యంగా ట్యాప్ చేసినట్లు సమాచారం. ఈ కార్యకలాపాలను కనుగొన్న షర్మిల, తన సంభాషణలు రహస్యంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ విషయం ఆమె అనుచరుల ద్వారా ఒక పోలీసు అధికారి ద్వారా హెచ్చరికగా తెలిసినట్లు కూడా ఆమె పేర్కొన్నారు.ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2014 నుంచి 2023 మధ్య జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కాలంలో రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సినీ ప్రముఖులు, జర్నలిస్టులు, హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లను ట్యాప్ చేసినట్లు సమాచారం. ప్రభాకర్ రావు నేతృత్వంలోని స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) ఈ కార్యకలాపాలకు కేంద్రంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా పేర్కొనబడిన ప్రభాకర్ రావు, గతంలో అమెరికాకు వెళ్లిపోయి, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2025 జూన్ 9న హైదరాబాద్‌కు తిరిగి వచ్చి సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్) విచారణకు హాజరయ్యారు.సిట్ విచారణలో ప్రభాకర్ రావు రాజకీయ నిఘా కోసం ప్రత్యేకంగా ఎస్వోటీ (స్పెషల్ ఆపరేషన్ టార్గెట్స్) విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు అంగీకరించినట్లు సమాచారం.

# వానొస్తే... హైదరా బాద్



**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరం పేరుకు విశ్వనగరం..వానొస్తే నరకం. కొద్దిపాటి వానస్తే చాలు మెయిన్ రోడ్డలలో నీరు నిలిచిపోతుంది. దీనితో వాహనదారులు నానా యాతన పడుతున్నారు. గత ప్రభుత్వాలు ఈ సమస్యపై ఏనాడూ దృష్టి పెట్టకపోవడంతో వానాకాలంలో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అవుతన్నాయి. ఇళ్లలోకి నీరు వచ్చి చేరడంతో ఖరీదైన వస్తువులన్నీ పాడైపోతున్నాయని జనం గగ్గోలు పెడుతున్నారు. అయితే తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఇకపై ఈ సమస్యలకు పరిష్కారం లభించనుంది. జీహెచ్ఎంసీ అధికారులు దీనిపై కార్యాచరణ సిద్ధం చేశారు. నెల రోజుల వ్యవధిలో దీనికి సంబంధించిన పనులను పురపాలక శాఖ ఆధ్వర్యంలో బల్దియా అధికారులు మొదలు పెట్టి పూర్తి చేయబోతున్నారు. వర్షాలతో చెరువులుగా మారే ప్రాంతాల్లో దానికి సమాంతరంగా పెద్ద సంపు తవ్వి అందులోకి మళ్లించే ఏర్పాటు చేయనున్నారు. ఈ సంప్ నుంచి నీటిని మోటార్లు ద్వారా సమీపంలోని అతిపెద్ద నాలాలకు తరలిస్తారు.ఏకధాటిగా 2సెం.మీ.ల వర్షం పడితే చాలు దాదాపు 50చోట్ల చెరువుల్లా మారుతున్నాయి. ఇందులో 20 వరకు ప్రధాన ప్రాంతాల్లో మోకాలి లోతు నీరు నిలుస్తోంది. మొదటి దశలో 12 చోట్ల సంపులు నిర్మించాలని నిర్ణయించారు. పనులకు ఇప్పటికే టెండర్లు పిలిచారు. ఈ నెలాఖరుకే పనులు పూర్తి చేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.హైదరాబాద్ నుంచి శంషాబాద్ వెళ్లే మార్గంలో పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ హైవే కింది భాగంలో పిల్లర్ నంబర్ 264 శివరాంపల్లి దగ్గర భారీ వర్షం పడితే ఈ ప్రాంతం చెరువుగా మారుతోంది. రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా దీనికి సమీపంలోని ప్రభుత్వ స్థలంలో 1.50లక్షల లీటర్ల సామర్థ్యంతో సంపును నిర్మించనున్నారు. ఈ నీటిని వెంటవెంటనే మోటార్ల ద్వారా బుల్కాపూర్ నాలాలోకి తరలిస్తారు.హుస్సేన్‌సాగర్ చుట్టూ నీరు నిల్చే ప్రాంతాల్లోనూ ఇలాగే సంపుల నుంచి సాగర్‌లోకి పంపించనున్నారు.రాజ్‌భవన్ రోడ్డులోని లేక్ వ్యూ అతిథి గృహం దగ్గర సంపును తవ్వబోతున్నారు. మొదటి దశ పనులు పూర్తయిన తరువాత రెండో దశలో మరికొన్నిచోట్ల నిర్మించాలని నిర్ణయించారు

**సిటీలో 25 వేలకుపైగా మ్యాన్ హోల్స్**

హైదరాబాద్ లోని రహదారులు నిత్యం రద్దీగా ఉంటాయి. ప్రతీరోజూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదువుతూనే ఉంటాయి. ఇక వర్షం కురిసిందంటే కిలో మిటర్ దూరం వెళ్లాలంటే గంటల సమయం పడుతుంది. దీనికితోడు ఎక్కడ మ్యాన్ హోళ్లు ఉంటాయోనన్న ఆందోళన. పలువురు వాహనదారులు మ్యాన్ హోళ్లలో పడి మరణించిన సందర్భాలు ఉన్నాయి. అయితే, గ్రేటర్ వ్యాప్తంగా ఉన్న లోతైన మ్యాన్ హోళ్లను ప్రజలు గుర్తించేలా జలమండలి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంది. అవి అత్యంత ప్రమాదకరమని చెప్పేలా వాటికి ఎరుపు రంగును అద్దుతోంది.గ్రేటర్ పరిధిలో మొత్తం 25వేలకుపైగా లోతైన మ్యాన్ హోళ్లు ఉన్నాయి. వీటిపై సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేయడంతోపాటు, వాటిని ప్రజలు తేలికగా గుర్తించేందుకు ఎరుపు రంగు పూస్తున్నారు. తద్వారా వానా కాలంలో, వర్షాలు పడిన సమయంలో మ్యాన్ హోళ్లలో పడకుండా ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేసేందుకు అవకాశం ఉంటుంది. ఇదిలాఉంటే.. నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసినప్పుడు రహదారులపైకి భారీగా వర్షపు నీరు చేరుతుంది. ఆ నీరు వెళ్లుందుకు కొందరు మ్యాన్ హోళ్లను తెరుస్తుంటారు. తద్వారా వాహనదారులకు ప్రమాదం పొంచిఉంటుంది. అలాంటి పరిస్థితి లేకుండా జలమండలి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంది. దీనికితోడు మ్యాన్ హోళ్లను ఎవరైనా తెరిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు. జలమండలి చట్టం 1989 సెక్షన్ 74 ప్రకారం అక్రమంగా మ్యాన్ హోళు తెరిస్తే క్రిమినల్ కేసులు పెట్టే అధికారం జలమండలికి ఉంది. దీంతో ఎవరైనా తమ ఇష్టానుసారంగా ఎరుపు రంగువేసిన మ్యాన్ హోల్స్ తెరిస్తే ఇక నుంచి జైలు ఊచలు లెక్కించాల్సిందే. నగర వాసులు ఎరువు రంగు వేసిన మ్యాన్ హోల్స్ జోలికి ఎట్టిపరిస్థితుల్లో వెళ్లకండి. మరోవైపు సీవరేజ్ సమస్యలు ఉంటే ప్రజలు లమండలి వినియోగదారుల సేవా కేంద్రం 155313కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అధికారులు సూచించారు.

## ‘రేవంత్‌కు చంద్రబాబుకు ఉన్న లాలూచీ ఏంటో’?

-మొదటిపేజీ తరువాయి

గిన్నిస్ బుక్ రికార్డు. కేటీఆర్ ఏసీబీ విచారణ అంతా టైంపాస్ నిరుపయోగంగా సముద్రంలోకి వెళుతున్న నీటిని రెండు రాష్ట్రాలు వాడుకోవాలి అని కేసీఆర్ చెప్పారు. లీకేజీ పాయింట్ తుపాకుల గూడెం బ్యారేజి వద్ద ఉండాలని కేసీఆర్ తెలిపారు. పోలవరం వద్ద లీకేజీ పాయింట్ పెడితే తెలంగాణకు అన్యాయం జరుగుతుంది. సీఎం రేవంత్ కేంద్ర ప్రభుత్వంతో తుపాకుల గూడెం వద్ద లీకేజీ పాయింట్‌ను చేపట్టాలని ఎందుకు చెప్పడం లేదు? రేవంత్‌కు చంద్రబాబుకు ఉన్న లాలూచీ ఏంటి? రేవంత్ నల్లమల టైగర్ కాదు..పేపర్ టైగర్ రేవంత్. చంద్రబాబు ప్రభుత్వం తెలంగాణపై అక్రమంగా నిర్మిస్తున్న నీటి ప్రాజెక్ట్‌లపై కోర్టుకు వెళ్తాం. బనక చర్ల ప్రాజెక్టును అడ్డుకుంటాం. కేటీఆర్‌పై ఏసీబీది టైం పాస్ విచారణ.ఇలాంటి విచారణలు చాలా చూశాం. హరీష్ రావుకు అస్వస్థత విషయం నాకు తెలియదు. నేను ఏ కార్యక్రమం చేసినా బీఆర్ఎస్ కార్యకర్తలు వస్తున్నారు. బీఆర్ఎస్‌కు తెలంగాణ జాగృతి అనుబంధ సంస్థ’ అని కవిత స్పష్టం చేశారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



**హైదరాబాద్ :** భువనగిరి జిల్లా వాసాలమర్రి గ్రామంలో ఇండ్ల నిర్మాణం పేరుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతిలో మోసపోయిన ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. “వాసాలమర్రి గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు 2020 నవంబర్ 1న ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ ఆనాడు ప్రకటించారు. 2021 జూన్ 22న గ్రామసభ నిర్వహించి స్థానికులతో సహపంక్తి భోజనం చేశారు. బంగారు వాసాలమర్రిగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తానని హామీ ఇచ్చారు. కానీ వాస్తవంగా ఆరోజు నుంచి ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోయే 2023 డిసెంబర్ 7వ తేదీ వరకు వాసాలమర్రి వైపు కన్నెత్తి చూడలేదని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో విమర్శించారు. ఆయన ఫాంహౌస్‌కు వెళ్లడానికి రోడ్డు విస్తరణ కోసం రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇండ్లను కూల్చివేసి నిలువ నీడ లేకుండా చేశారు. ఆ బాధితులు ఇండ్లు కోల్పోయి తాత్కాలికంగా గుడిసెలు, టెంట్లు వేసుకొని కాలం వెళ్లదీస్తున్నారు. బంగారు వాసాలమర్రి దేవుడెరుగు.. ఉన్న ఇండ్లను కోల్పోయామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం అక్కున చేర్చుకుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి ఆదేశాల మేరకు వాసాలమర్రి గ్రామంలో సర్వే నిర్వహించి ఇందిరమ్మ ఇండ్లకు అర్హులను గుర్తించడం జరిగింది. అర్హులైన 205 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశాం. ఇందుకు సంబంధించిన మంజూరు పత్రాలను గురువారం నాడు నేనే స్వయంగా వారికి అందజేస్తున్నాను. దేశానికి దశ దిశ చూపిస్తా అని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ దత్తత గ్రామ ప్రజలకు పంగనామాలు పెట్టారు. కొత్త ఇల్లు రాలేదు.. ఉన్న ఇల్లు పోయింది. ప్రజల అవసరాలను ఆశలను వారి రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకున్నారని చెప్పడానికి వాసాలమర్రి గ్రామమే ఒక నిదర్శనం” అని అన్నారు.

## ఈ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే ముఖ్యం




-మొదటిపేజీ తరువాయి

కౌన్సిల్ భేటీలో కేసీఆర్ అన్నారు. 3వేల టీఎంసీలు వృథాగా పోతున్నాయని మొదట మాట్లాడింది కేసీఆరే. అపెక్స్ కౌన్సిల్ భేటీలో ఎవరు ఏం మాట్లాడారో అంతా దస్త్రాల రూపంలో ఉంది. రాయలసీమకు గోదావరి జలాల తరలింపుపై చర్చించుకున్నామని ఆనాడు తెలంగాణ, ఏపీ మంత్రులు మీడియాకు చెప్పారు. గోదావరి-బనకచర్లపై అవసరమైతే సుప్రీంకోర్టుకైనా వెళ్లాలని భావిస్తున్నాం. నీటి ఒప్పందాలపై నిపుణులైన న్యాయవాదులను నియమించుకుంటాం. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకునేందకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. గోదావరి- బనకచర్లను వ్యతిరేకిస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించాం. అన్ని పార్టీలను కలుపుకొని పోరాడుతాం. తెలంగాణకు కృష్ణాలో 299 టీఎంసీలు సరిపోతాయని ఆనాడు కేసీఆర్ ఒప్పుకొని సంతకం చేశారు. ఆనాడు కేసీఆర్ చేసిన సంతకం ఇవాళ తెలంగాణకు ప్రతిబంధకంగా మారింది” అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

**సీఎం వ్యాఖ్యలు ఖండించిన భారాస ఎంపీ**

మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న భారాస ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభ్యంతరం తెలిపారు. ఆనాడు తెలంగాణ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ మాట్లాడారని వివరణ ఇచ్చారు. కృష్ణానదిని కలుపుతూ గోదావరి జలాలు తీసుకెళ్తే అభ్యంతరం లేదని కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. సమావేశం పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో జరుగుతోందన్నారు.

తెలంగాణ రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఉత్తమ్ కుమార్‌రెడ్డి

హైదరాబాద్: ఏపీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అఖిలపక్ష ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలతో పాటు, భాజపా ఎంపీలు డీకే అరుణ, రఘునందన్‌రావు, భారాస ఎంపీ రవిచంద్ర, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. “గోదావరి-బనకచర్లపై అన్ని పార్టీలతో చర్చలు జరుపుతున్నాం. రాష్ట్ర రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. గోదావరి-బనకచర్లపై ఏపీ ప్రభుత్వం కేంద్రానికి ఫీజిబులిటీ నివేదిక సమర్పించింది” అని వివరించారు.

# హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లల్లో వేగం పెంచండి



-మొదటిపేజీ తరువాయి

ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలుకు ఏర్పాట్లు చేసినట్టు సీఎంకు అధికారులు తెలిపారు. బాపట్ల -3, గుంటూరు2, పలనాడు -1, ప్రకాశం - 1 కొనుగోలు కేంద్రాలు ద్వారా పొగాకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని.. వీటి ద్వారా రేపటి నుంచే కొనుగోళ్లు ముమ్మరం చేస్తామని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. కొనుగోళ్ల కేంద్రాల వివరాలను, సంబంధిత సమాచారాన్ని ప్రతీ పొగాకు రైతుకు అందివ్వాలని సీఎం ఆదేశించారు.

**ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలు అమలు చేయండి**

పామ్ ఆయిల్ పై సుంకం తగ్గింపు, మ్యాంగో పల్ప్ పై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించే అంశంపై ఇప్పటికే కేంద్రంతో మాట్లాడానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీనిపై అధికారులు సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మామిడి పంటకు సంబంధించి పంట ప్రణాళికపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సీఎం అధికారులకు సూచించారు. పండించిన పంటకు సరైన ధర దక్కాలంటే.. ఆ పంటకు మార్కెట్టులో ఎలాంటి డిమాండ్ ఉందనే సమాచారం రైతులకు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మామిడికి ఒక్కో కిలోకు రూ.4 చొప్పున అదనంగా మద్ధతు ధర ఇస్తున్నామని.. ప్రాసెసింగ్ యూనిట్లు రూ.8కి తగ్గకుండా కొనుగోలు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. రైతులకు నష్టం రాకుండా ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు ఈ ఏడాదిలో కోకో 12 వేల మెట్రిక్ టన్నుల మేర ఉత్పత్తి వచ్చిందని అధికారులు సీఎంకు వివరించారు. ఇప్పటికే 10 వేల మెట్రిక్ టన్నుల మేర విక్రయం కూడా జరిగినట్టు తెలిపారు. ప్రతీ రోజూ 80 నుంచి 100 మెట్రిక్ టన్నుల మేర కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. జూలై మొదటి వారానికి మిగిలిన ఉత్పత్తిని కూడా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పండ్లకు సంబంధించిన ప్రాసెసింగ్ యూనిట్లను మరిన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అంతర్జాతీయ మార్కెట్ కు అవసరమైనట్టుగా ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలను అమలు చేయాల్సిందిగా సీఎం సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయ, ఉద్యాన శాఖల ఉన్నతాధికారు లు పాల్గొన్నారు. గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో పాల్గొన్నారు.

# మోకాళ్ళ కీళ్ల నొప్పుల పై అవగాహన సదస్సు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 18:**
శ్రీకాళహస్తి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానికపెన్షనర్ల భవనములో బుధవారం కీళ్లుమోకాళ్ళ నొప్పులు అరుగుదల పై అవగాహన సదస్సుజరిగింది. ఈ సదస్సులో తిరుపతి చక్ర హాస్పిటల్ డాక్టర్ మోకాలు మార్పిడి స్పెషలిస్ట్ రాజేష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మోకాళ్ళ నొప్పులు రావడానికి ప్రధానకారణం మెట్లు ఎక్కడం దిగడం ఇండియన్ బేసిన్ వాడకం గొంతు కూర్చొనడం అన్నారు. తర్వాత మోకాళ్లనొప్పులున్న వారిని పరీక్ష చేసి కొందరికి మందులు రాసిచ్చారు ఆపరేషన్‌కి అర్హులైన వారికి ఇహెచ్ఎస్ సదుపాయం ఉందన్నారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సంఘాధ్యక్షులు బి.వెంకయ్య అధ్యక్షతన జరిగింది. సంఘంవారు డాక్టర్‌కి ధన్యవాదములు తెలియచేస్తూ శాలువతో సత్కరించి శ్రీకాళహస్తి ఈశ్వర స్వామీ వారి ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో భక్తవత్సలయ్య, ప్రసాద్, సత్యనారాయనరావు, మునిసుబ్బరెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, షణ్ముగం, సుబ్బారావు, జహీర్, జమృద్. దుర్గాప్రసాద్, పయని, గుర్నాదం, వెంకట్రామా నాయుడు, ఎల్లప్ప చలపతి, నాగరాజ, సుగుణ, జయంతి, శంషుకమరు, సుధాకర్, రఘునాద రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మూర్తికు సన్మానించిన ప్రజా సంఘాలు.



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 18:**
అన్నమయ్యజిల్లా పీలేరు ఇటీవల మార్కెట్ యార్డ్ చైర్మన్‌గాఎన్నికైనపురం రామ్మూర్తికు ప్రజా సంఘాలు రైతు మార్కెట్‌యార్డ్ ఆవరణలో ఘనంగా శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి దగ్గరరాజకీయాల్లో తనదైన ముద్రవేసుకుని ప్రజాదరణ పొంది గౌరవమైన పదవిలో కొనసాగడం హర్షణీయమని అన్నారు. కూటమి ప్రభుత్వం ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు సారథ్యంలో రైతుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని, వ్యవ సాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తూ, అభిమానించే వారిని ఆప్యాయంగా పలకరించడం, పిలిస్తే పలికే స్వభావం ఉన్నపురం రామ్మూర్తికు ఇలాంటి పదవి దక్కడం సంతోషంగా ఉందని, సంబంధిత రైతులకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు, అందరికి అందుబాటులో ఉంటూ తగున్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగిరిమడుగు సుభాష్, వెంకటేష్, సుధాకర ముల్లంగి చంద్రయ్య దుబ్బా శ్రీకాంత్ అంజి భాను ప్రకాష్ పలువురు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### నీట్ - 2025 ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన

# కుప్పం జూనియర్ కాలేజీ విద్యార్థులు




**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 18:**
స్థాపించిన మొదటి సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ ఫలితాలలోనే కాకుండా, నీట్ లాంటి ప్రతిష్ఠాత్మకమైన పరీక్షలో కూడా మంచి ర్యాంక్ కులతో,ఫ్రీ ఎం.బీ.బీ. ఎస్ సీట్లను సాధించి అగ్రగామిగానిలిచిన ఏకైక విద్యాసంస మన కుప్పం జూనియర్ కాలేజ్,విద్యార్థులైన నీట్ 2025ఫలితాల లో మన కె ఐ సి ఎం.శంకర్548/ 720 మార్కులు,ఆర్.రంజిత్,513/ 720 మార్కులు, ఎస్. అను - 489 / 720 మార్కులు సాధించి,అత్యున్నత ఎం.బి. బి.ఎస్ సీట్లను కైవసం చేసుకొని మెడికల్ కాలేజెస్ లో చేరబోతున్నారు. అద్భుత విజయాలు సాధించిన విద్యార్థులను కుప్పం జూనియర్ కాలేజీ చైర్ పర్సన్ ఎన్.శాంత, ప్రిన్సిపల్ ఎం.బి సుప్రియ, అధ్యాపకులు అభినందించారు.

### పి.ఇ.ఎస్ స్పెషలిటీ ఆసుపత్రిలో ప్రజలకు అందుబాటులో

# ప్రఖ్యాత షుగర్,ఎండో క్రోనాలజీ వైద్య నిపుణులు.



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 18:**
పి ఇఎస్ స్పెషాలిటీ ఆసుపత్రిలో షుగర్, ఎండోక్రై నాలజీ ప్రఖ్యాతవైద్య నిపుణులు డా,, ఎ.జి.విక్రమ్ ఎంబిబిఎస్ (యూకే), సిటీ(యూకే) ప్రతి రోజు అందుబాటులో ఉంటారని పి.ఇ.ఎస్ యాజమాన్యం తెలియజేసింది. టైప్-1,టైప్ -2, గర్భధారణ మధుమేహం, పిట్యూటరీ, థైరాయిడ్, అడ్రినల్ రుగ్మతలు, ఇన్సులిన్ పంప్ థెరపీ, అస్టియో పోరోసిస్, కాల్షియంలో పాలు, అధికరక్త పోటు, హార్మోన్ సమస్యలు మొదలగు ఆరోగ్య సమస్యలకు డాక్టర్ విక్రమ్ అందుబాటులో ఉంటారని,పై సమస్యలతో బాధపడువారు ప్రతిరోజు స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందవచ్చని పి.ఇ.ఎస్ ఆసుపత్రి యాజమాన్యం తెలియజేసింది.

### కడ ప్రజాసమస్యల పరిష్కారవేదిక

# వెంటనే స్పందించిన అధికారులు

**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్18:**



ప్రజలసమస్యలను త్వరగా పరిష్కరిం చేందుకు కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) ఆధ్వర్యంలో బుధవారం రోజు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడింది. ఈ సమావేశానికి కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఐఏఎస్ నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమంలో పింఛన్లు,భూమి సమస్యలు,ఉద్యోగ సమస్యలు,ఆరోగ్య సమస్యలు తదితర ప్రజల అభ్యర్థనలు స్వీకరించబడ్డాయి. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించగా, మిగతా సమస్యలను వినతిపత్రాల రూపంలో తీసుకుని సంబంధిత శాఖలకు పంపించారు. ప్రతిఫిర్యాదుపై సమయానికి స్పందిస్తూ, ప్రజలకు న్యాయంచేయడ మే కడ యొక్క ముఖ్యలక్ష్యం. అని కడా పిడి వికాస్ మరమ్మత్ పేర్కొన్నారు.

### ప్రకటించిన 24 గంటలు గడవకముందే

### బాధితులకు ఐదు లక్షల ఆర్థిక సహాయం 50 సెంట్లు భూమి అందించిన

# రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 18:**



కుప్పంమండలం నారాయణపురం గ్రామంలో సోమవారం చోటు చేసుకున్న ఘటనలో గాయపడ్డ శిరీషను పరామర్శిం చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు 5 లక్షల రూపాయల నష్టపరిహారాన్ని ప్రకటించిన విషయం విధితమే. ముఖ్యమంత్రి ప్రకటించిన 24 గంటలు గడవకముందే కడా పీడి వికాస్ మరమ్మత్, కడా కమిటీ సభ్యులు పిఎస్ మునిరత్నం,డాక్టర్ సురేష్ బాబు ముఖ్య మంత్రి ప్రకటించిన సొమ్మును చెక్కు రూపంలో బాధితురాలికి అందించారు. అంతేకాకుండా త్వరలో బాధితురాలికి కుప్పం పురపాలక సంఘం పరిధిలో 50 సెంట్ల స్థలాన్ని మంజూరు చేయడంతో పాటు తన జీవనోపాధికి ఉద్యోగాన్ని కల్పిస్తామని,అలాగే తన కుమార్తెను నిజలాపురంలోని సాంఘిక గురుకులపాఠ శాలలో చేర్చుకుని తన విద్యాభ్యాసానికి సహకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో స్థానిక టిడిపినాయకులు నియో జకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్,బెండనకుప్పం బాబు, రాజారామ్, డాక్టర్ వెంకటేష్, రాజ్ కుమార్, సత్యేంద్ర శేఖర్, పురపాలక సంఘం అధ్యక్షులు సెల్వరాజు, వేణు, ప్రేమ్ కుమార్, ఆర్ముగం, సామగుట్టపల్లి, శీగలపల్లి టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడి కార్యకర్తపై వైసీపీ నేత దాడి పరామర్శించిన

# టిడిపి నాయకులు

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 18:**



కుప్పం,రాగిమానుమిట్ట గ్రామానికిచెందిన అంగన్వాడీ మహిళ కార్యకర్త నజ్మా పై అదే గ్రామానికి చెందిన రౌడీ షీటర్ అఫ్తర్ చేసినదాడిలో గాయాల పాలైన మహిళ కుప్పంప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమాచారం అందుకున్న ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు, కడా కమిటీసభ్యులు పి.ఎస్.మునిరత్నం, డాక్టర్ సురేష్ బాబులతో కలిసి కుప్పం పట్టణ టిడిపి అధ్యక్షులు రాజ్ కుమార్, మండల టిడిపి అధ్యక్షులు ప్రేమ్ కుమార్, మండల మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ అధ్యక్షులు సత్యేంద్ర శేఖర్,వాన గుట్టపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు శివ కుమార్,విస్తరణ విభాగ కమిటీ సభ్యులు బెండనకుప్పం బాబు, రాజారాం, కన్నన్ తదితరులు బాధితురాలిని పరామర్శించి చట్టపరమైన అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

### సాంఘిక సంక్షేమశాఖ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలి



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 18:**
పీలేరు అన్నమయ్య జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ సాధికారిక అధికారిగా రాధిక ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టడంతో నేడు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయం నందు అన్నమయ్య ఎస్సీ, ఎస్టీ జిల్లా విజిలెన్స్ అండ్ మానిట రింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, బండకింద మనోహర్‌లు మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. అనంతరం పాలకుంట శ్రీనివాసులు, బండకింద మనోహర్‌లు మాట్లాడుతూ జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్‌లల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించి, జిల్లాలో వసతి గృహాలలో జరుగుతున్న మరమ్మతుల పనులను వేగవంతం చేసి నాణ్యమైన విద్యతోపాటు, మౌలిక వసతులను విద్యార్థులకు అందించాలని అలాగే జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధి తులకు ప్రభుత్వంనుంచి వచ్చే కాంపొజే షన్ త్వరగా మంజూరు అయ్యేందుకు కృషి చేయాలన్నారు.

### వెంకటమ్మ మృతదేహానికి పూల మాలవేసి

# నివాళులర్పించిన మాజీ డిప్యూటీ సీఎం



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 18:**
వెదురుకుప్పం మండలంలోని తిరుమలయ్య పల్లి పంచాయతీ కొమ్మిండ్లు గ్రామానికి చెందిన ధర్మయ్య తల్లి వెంక టమ్మ మృతదేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన మాజీ డిప్యూటీ సీఎం,రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అడ్వైజర్ కమిటీ సభ్యులు కే నారాయణస్వామి,జెడ్పీటీసీ చల్లంపాలెం సుకుమార్, జిల్లా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి మరకాల కుప్పం రామయ్య, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు బొమ్మసాముద్రం శివాజీ, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### పానగల్ గంగమ్మ తల్లికి సారె సమర్పించిన

# మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 18:**
శ్రీకాళహస్తిపట్టణం పానగల్ గంగమ్మతల్లి జాతరసందర్భంగా మాజీఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి,దేవస్థానం మాజీచైర్మన్ అంజూరు తారక్ శ్రీనివాసులు తదితరులుసారె సమర్పించారు. ముందుగా వార్డ్ నాయకులు, కార్యకర్తలు బుజ్జి మేస్త్రి,మాజీ కౌన్సిలర్ ఆర్కాడ్ ముత్తు రెడ్డి, మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ మధు రెడ్డి దాస్, ఆర్కాడ్ హేమంత్, సాయి, ఆర్కాడ్ కార్తీక్, మహేష్, చింటూ సాయి,గోపి, ప్రసాద్ మేస్త్రి, లీల, జనార్ధన్ తదితరులు మాజీ ఎమ్మెల్యే ఘనంగా స్వాగతంపలికి దర్శన ఏర్పాట్లుచేశారు. అనంతరం ఆలయంలో ప్రదక్షణలు చేసిపట్టుచీర, పండ్లు, పసుపు, కుంకుమ, పూలమాల, వక్కలు, తమలపాకులు, నిమ్మకాయలుమాల, వేపాకులతో కూడిన సారెను జాతరనిర్వాహకులకు అందజేశారు. గంగమ్మ తల్లికి ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం ఆలయ నిర్వాహకులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో కొత్తపాటి శ్రీనివాసులు రెడ్డి,మాజీ కౌన్సిలర్‌ఉత్తరాజి శరవణ కుమార్,కంఠా ఉదయ్ కుమార్, మాజీ పాలక మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్ రాయల్, మైనార్టీ సెల్ అధ్య క్షులు పఠాన్ ఫరీద్, పులి రామచంద్ర,కోళ్లూరుహరినాయుడు, ఫజల్, పీఎం చంద్ర, అస్లాం, జీవీకే రెడ్డి, జై కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, నారాయణ, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర కార్యక్రమం




**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 18:**
శ్రీకాళహస్తి అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయాలని శ్రీకాళహస్తి పట్టణం మాజీ శాసన సభ్యులు ఎస్సీవి నాయుడు స్వగృహంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ యోగసాధనలో శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవి నాయుడు. తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగా. యోగాతో మానసిక ఆందోళన, ఒత్తిడి, దిగులు వంటివి దూరమవుతాయి. శారీరక రుగ్మతలు తొలగిపోతాయి. ప్రతి ఒక్కరి శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరం. ప్రజలు ఆరోగ్యంగా ఉంటే సమాజం, దేశం ఆరోగ్యంగా ఉన్నట్లే. ప్రస్తుతం 177 దేశాలు యోగాను ఆచరిస్తుండడం భారతీయులుగా మనందరికీ గర్వకారణం. సందర్భంగా శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు మాట్లాడుతూ ఈ నెల 21 విశాఖ పట్నంలో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలి. మీడియాకి వెల్లడించారు కార్యక్రమంలో పట్టణ ప్రజలు ప్రముఖులు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143